# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



బయ్యారం, , ఏప్రిల్ 15. ప్రజా జ్యోతి : సింగరేణి ప్రాంతాలలో ఉండబడిన ఎమ్మెల్యేలందరూ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. అందులో భాగంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ఈ సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధి,స్థానిక సమస్యలు,సామాజిక న్యాయం వంటి అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం కోసం అధికంగా నిధులు విడుదల చేయాలని కోరుతూ తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రి కి తెలియజేశారు.


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

బుధవారం 16,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10





## నకిలీ విత్తనాల భారీ నుండి

# రైతులకు రక్షిద్దాం..

### అధికారులు, డీలర్ల సమన్వయంతో అరికడుదాం..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

నకిలీ విత్తనాలను భారీ నుండి రైతులను రక్షిద్దాం.. అధికారులు, డీలర్ల సమన్వయంతో అరికడుదామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. రైతులు నష్టపోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ నగరం శివనగర్ లోని శ్రీ సాయి కన్వెన్షన్ హల్ లో విత్తనాలు, ఎరువుల, క్రిమిసంహారక మందుల కంపెనీ ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, జిల్లా వ్యవసాయాదికారి అనురాధ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందు అమ్మితే సహించేది లేదన్నారు. పీడీయాక్టు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందు అమ్మకుండా వ్యవసాయాదికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు.


వివరాలు 2లో..


# నీటి ఎద్దడి సమస్యను అధికారులు ముందస్తుగా గుర్తించాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- వేసవి నీటి ఎద్దడి నివారణ మరియు ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడీవో లతో సమీక్షా సమావేశం


2




# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన పరశురాంపల్లి గ్రామస్థులు

- గ్రామ తరలింపుకు సహకరించాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి కిషన్ రెడ్డి
- తమ వంతు సహకరిస్తామని గ్రామస్థులకు హామీ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 15 :** పరశురాంపల్లి గ్రామస్థులు సోమవారం హైదరాబాద్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసి గ్రామ తరలింపు కోసం వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి రాష్ట్ర యువజన నాయకులు ఉడుత నాగరాజు ఆధ్వర్యంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి గ్రామస్థులు ఓసి త్రీ వల్ల జరిగే నష్టాన్ని కాలుష్యాన్ని బ్లాస్టింగ్ వల్ల దుమ్ము ధూళి వస్తుందని గ్రామస్థులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మంత్రి కిషన్ రెడ్డికి వివరించారు. గ్రామస్థుల సమస్యలను సావధానంగా విన్న కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ గ్రామ తరలింపు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. త్వరితగతిన తమ గ్రామాన్ని తరలించేలా చూడాలని గ్రామస్థులు మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ తరలింపు విషయమై పూర్తి సమాచారం తెలుసుకుంటామని గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చూసే ప్రయత్నం చేస్తామని మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పాడే మోసిన కలసి చదువుకున్న స్నేహితులు

**చిట్యాల ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 15 :**

మండల కేంద్రానికి చెందిన అనుమ రాజు అనారోగ్యంతో నేడు మృతి చెందగా కలసి పదవ తరగతి చదువుకున్న మిత్రులు పాడే మోసి దుఃఖ సంద్రంలోనివాళు లర్పించారు. కట్కూర్ కుమార్, భానుచందర్,నాగేంద్రబాబు ,క్రాంతికుమార్, రవీందర్,రాజేదర్,సాదిత్,సాంబయ్య,రమేష్,చిత్రపటానికి మిత్రులంతా కలిసి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు.



## నీటి ఎద్దడి సమస్యను అధికారులు ముందస్తుగా గుర్తించాలి

**వరంగల్, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** నీటి ఎద్దడి సమస్యను అధికారులు ముందస్తుగా గుర్తించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వేసవి నీటి ఎద్దడి నివారణ మరియు ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎంపీడీవోల తో నిర్వహించిన వేసవి నీటి ఎద్దడి నివారణ మరియు ఇందిరమ్మ ఇండ్ల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొని సమీక్షించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పెరుగుతున్న ఎండ తీవ్రతకు గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని.. చలి వేంద్రాల్లో శుభ్రత పాటించాలని సూచించారు. రానున్న రోజుల్లో ఏప్రిల్ 30 నుంచి మే 31 వరకు వాతావరణ పరిస్థితులలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున భూగర్భ జలాలు ఇంకిపోయే సమస్య వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడమైనది.గతంలో నీటి ఎద్దడి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్య పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు స్వయంగా గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవలసిన ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రభుత్వ నిబంధనల మేరకు నియోజక వర్గాలవారిగా ఇందిరమ్మ కమిటీ లు ఎంపిక చేసిన లబ్ధిదార్ల జాబితాను మండల స్థాయి అధికారులు మరొక్కసారి స్క్రూటీని చేయాలని అధికారులను న ఆదేశించడమైనది. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, సీఈవో రాంరెడ్డి, ఎస్ఈ కరుణాకర్ సంబంధిత ఎంపిడివోలు సంబంధిత ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పలువురి ఆర్థిక సహాయం



**మరిపెడ ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి) :** మరిపెడ మండల కేంద్రం సీతారాంపురం ఎస్సీ కాలనీ కి చెందిన కొమ్ము పర్శరాములు రాధ దంపతులకు ముగ్గురు సంతానం వీరి కుటుభం కొన్ని సంవత్సరాల గా జీవనోపాధి కోసం హైదరాబాద్ లో ఉంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో పెద్ద కుమార్తె స్పందన ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సభ్యుల కలహాలతో మనస్తాపానికి గురై ఏప్రిల్ 6 న ఆత్మ హత్య చేసుకుని మరణించగా వారి హార్దిక ఇబ్బందు లను గుర్తించిన పలువురు సీతారాంపురం వాసులు కుటుంబాన్ని పరామర్శించి పెద్దలు మరియు యూత్ పిల్లలు అందరూ కలిసి దిన దిశకర్మలకు కావలసిన ఏర్పాట్లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బోర గంగయ్య యాదవ్,జనక ముత్తయ్య,జినక ఉదయ్,రేఖ వెంకటేశ్వర్లు యాదవ్,మాచర్ల భద్రయ్య,అనంతగిరి శ్రీను డీలర్,అనంతగిరి రామన్న డీలర్,వీరబోయిన మురళి యాదవ్,బయ్యా లింగన్న,అనంతగిరి రవి,మిడతపల్లి శ్రీను,బలేం రవి,సోమారపు నరేష్,గడ్డం మల్సూర్,అనంతగిరి వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రావు,సోమారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. 11

## అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** మండలంలోని రేగులా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక శ్రీమంతాలు ,పోషణ పక్వాడ మరియు ప్లెడ్జ్ చేయడం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు పోషణ్ అభియాన్ భాగంగా వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సరళ, గ్రామ కార్యదర్శి, స్కూల్ హెచ్ఎం, ఎస్ హెచ్ జి మెంబర్స్, మదర్స్, ఆశ వర్కర్లు ,అంగన్వాడీ టీచర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ సరళ మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు ,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను భారీ నుండి రైతులను రక్షిద్దాం..
# అధికారులు, డీలర్ల సమన్వయంతో అరికడుదాం..

డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. ప్రతి షాపు ముందు ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. డీలర్ షాపు లైసెన్సు వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్ చర్యలు చేపడుతామని, విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబందించిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాల వల్ల రైతులు నష్ట పోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిలువల వివరాలను రోజు వారిగా రిజిస్టర్‌లో పొందు పర్చాలన్నారు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంట కాలం పూర్తయే వరకు భద్ర పర్చుకోవాలని, ఒక వేళ రైతు నష్ట పోయినట్లయితే ఆయా కంపెనీ నుంచి నష్ట పరిహారం పొందేందకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలని తెలిపారు.

**డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ..** నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సరియైన ప్యాకింగ్ లేకుండా రకరకాల పేర్లతో ఉన్న విత్తనాలు రైతులు కొనొద్దని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారి సమాచారం తమకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎరువుల, విత్తనాల డీలర్ల అధ్యక్షులు నాగుర్ల వెంకన్న, ఏసీపీ కిరణ్ కుమార్, తిరుపతి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయా ఆధికారులు, ఏఈవోలు, డీలర్లు, ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు

**- గూడెప్పాడు గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం - బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి**



**ఆత్మకూరు, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** కేంద్రం నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు అవుతున్నాయని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఆత్మకూరు మండలంలో వివిధ గ్రామాలలో వేసిన సీసీ రోడ్లు కేంద్ర ప్రభుత్వ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా వేశారని.. ప్రతి సిసి రోడ్డులో కేంద్రం నిధులు ఉన్నాయని ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గావ్ చలో అభియాన్ కార్యక్రమం గూడెప్పాడ్ గ్రామంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసారు. ఇటీవల ఆత్మకూరు మండలంలో వివిధ గ్రామాలలో నూతనంగా వేసిన సిసి రోడ్లు కేంద్ర ప్రభుత్వానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-2025 ద్వారానే మంజూ- రయ్యాయని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ గూడెప్పాడ్ గ్రామంలో ప్రజలకు తెలిసే విదంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి బిజెపి ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్, బూత్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కాడబోయిన సునీల్, లకిడి నాగరాజు, కోరుకొప్పుల ప్రశాంత్, గంట రాహుల్ రెడ్డి, జిట్టా మధు, రాచర్ల నరేష్, మేక కృష్ణారెడ్డి, బలభద్ర సాయి రాం, కందకట్ల దిలీప్, బలభద్ర భిక్షపతి, కౌటం రామ్మోహన్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీదరించుకుంటున్న ప్రజలు

**- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**శాయంపేట ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఛీ తూ అంటూ ప్రజలు చీదరించుకుంటున్నారని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వాపోయారు. మంగళవారం మండలంలోని పత్తిపాక హుస్సేన్ పల్లి ,అప్పయ్యపల్లి నేరేడుపల్లి, నూర్జహాన్ పల్లి కాట్రపల్లి,ప్రగతి సింగారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలను ఆహ్వానిస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ప్రతి ఒక్కరూ సభకు హాజరయ్యేలా సమయ పాలన పాటిస్తూ సభను విజయవంతం చేయాల్సిందిగా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఖబడ్దార్ రేవంత్ రెడ్డి,ఖబడ్దార్ నరేంద్ర మోడీ అని హెచ్చరించడానికి ఈ సభ గళమెత్తనుంది అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పది రోజులు శ్రమించి ప్రతి ఒక్కరినీ కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలి అన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఏస్ పార్టీ మీటింగ్ కి పోతే ఏ పథకాలు రావు అని భయపెడుతున్నారు అని నా దృష్టికి వచ్చింది ,ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పండి వీడు ఇచ్చేటోడు కాదు పెట్టేటోడు కాదని ప్రజలకు తెలియజేయండి అన్నారు. త్వరలోనే ఆర్టీఏ ద్వారా ప్రభుత్వాన్ని అడగనున్నం, ఎంతమందికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఎన్ని ఇచ్చారో ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో తెలియజేస్తాం అన్నారు. రైతుబంధు పూర్తి స్థాయిలో ఇవ్వనోడు మరే పథకాన్ని ఇవ్వడని ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. అధికారులు ధర్మబద్ధంగా కాకుండా ఆధర్మ బద్దంగా పనిచేస్తున్నారు, దీని ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. 27న జరగనున్న మన సభను చూస్తే అధికారుల్లో మార్పు రావడం తథ్యం. ఉద్యోగస్తులు ఉద్యోగులుగా వ్యవహరించండి. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయితే వద్దు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తే ముద్దు అంటే కర్రు కాల్చి వాత పెడతాం అని హెచ్చరించారు. మేము అధికారంలో ఉన్నప్పుడు ఎవరిపైనన్న అన్యాయంగా కేసులు పెట్టమని ప్రశ్నించారు. అక్రమ కేసులు పెడితే చేయాల్సినట్టువంటి ధర్మ పోరాటం చేస్తాం,న్యాయ పోరాటం చేస్తాం, కార్యకర్తలు ఎవరు అధర్య పడద్దంటూ ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఏప్రిల్ 27 న సమయానికి సభా స్థలాన్నికి చేరుకోవాలని, రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వంగాల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, పసుల ప్రవీణ్, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, ధైనంపల్లి సుమన్, కొమ్ముల శివ, తిరుపతి రెడ్డి, రామరాజు, రమేష్, సుభాష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

**– భారత రాజ్యాంగ పరిరక్షణలో దేశ పౌరులందరూ భాగస్వామ్యం కావాలి**



**రాయపర్తి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి.**
గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి, పాదయాత్రను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులుఈదులకంటి రవీందర్ రెడ్డిభారత రాజ్యాంగ పరిరక్షణలో దేశ ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. భారత రాజ్యాంగ పరిరక్షణయే లక్ష్యంగా ఏఐసీసీ, టీపీసీసీ, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహ సమావేశం, మంగళవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర,గన్నారం ,తేట్టే కుంట తండా,తిరుమలయ పల్లి గ్రామాల మీదుగా సాగిన ఈ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.పాదయాత్ర గన్నారం,తేట్టే కుంట తండా,తిరుమలయ పల్లి గ్రామాల వరకు చేరింది,అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు,కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్రలోభారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం,దేశాన్ని పరీక్షించుకుందాం,నినాద%శీ%తో దిగ్విజయంగా సాగింది.ఈ సందర్భంగా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూరాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత 70 ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే నేడు బీజేపీ ప్రభుత్వం ప్రధాని మోదీ ఆధ్వర్యంలో తిరోగమనంలో పయనిస్తు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రతీ గడపకు వెళ్లి జైభీమ్ జైబాపు జైసంవిధాన్ కార్యక్రమం గురించి వివరిస్తామన్నారు,ప్రజా సమస్యల పరిష్కారం నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి లక్ష్యమని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,అనుబంధ సంఘాల నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్,బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,ఎస్టి సేల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,మండల ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్,కుంట రమేష్,కందికట్ల రాజయ్య,జినుగు రత్నాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,ఎండీ మహామ్ముద్,ఉల్లంగుల నర్సయ్య,గబ్బట బాబు,ఎండి కాజమియా,వనజ రాణి,కోటేశ్వర్, ఎండి నయీామ్,రామ నాయక్,జలగం యాకయ్య,గిరిగాని రాజు,డీజే శ్రీను, వేణు,ప్రవీణ్,తిరుమలయపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి,గన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, మల్యాల నరసింహమూర్తి,ఎస్కే రఫీ, రామ్మూర్తి,మరియు మండల నాయకులు,స్థానిక ప్రజలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**-అగ్నిమాపక కేంద్రం అధికారి ఎల్ దయాకర్**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**
అగ్ని ప్రమాదాలు వేసవికాలంలోనే జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హన్మకొండ అగ్నిమాపక కేంద్రం అధికారి ఎల్ దయాకర్ ప్రజలకు సూచించారు. అగ్నిప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి దయాకర్ అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఇవాళ హన్మకొండ లోని జిల్లా ఆర్టీసీ బస్టాండ్, కాంగ్రెస్ భవన్ ఎదుట నీళ్లతో ప్రదర్శన నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు వేసవికాలంలోనే జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101, 102 నంబర్లను సంప్రదించాలన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఆర్టిసి డి ఎం, అగ్ని మాపక అధికారులు, సిబ్బంది , ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు కొనసాగిన జర్నలిస్టుల నిరహార దీక్ష

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను త్వరగా కేటాయించాలని వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. సోమవారం మొదలైన దీక్ష, పాలకులు స్పందించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. యూనియన్ సంఘాలకు అతీతంగా కూడు గూడు జర్నలిస్టుల హక్కుల కోసం చేస్తున్న నిరాహార దీక్షకు సీపీఐ సిపిఎం నాయకుల మద్దతుతో పాటు, విద్యార్థి సంఘాల సంఘీభావం ప్రకటించారు. ఎవరు కలిసొచ్చినా స్వాగత్తిస్తామని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు ముక్త కంఠంతో తెలిపారు. మంగళవారం నిర్వహించిన జర్నలిస్టుల నిరాహార దీక్షలో బీజేపీ, సీపీఐ, సీపీఎం, విద్యార్థి సంఘం నేతలు, కార్మిక యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డబుల్ బెడ్రూమ్స్ సాధించే వరకు న్యాయ పోరాటం, నిరసన దీక్షలు చేస్తామని అందులో భాగంగా మూడు రోజుల దీక్షలు ఉంటాయని తెలిపారు. ఈ న్యాయ పోరాటం జర్నలిస్టుల దీక్షలో తప్పుడు ప్రచారం చేయడం హేయమైన చర్యగా పరిగణలోకి తీసుకుంటామని కనీస హక్కుల సాధన పోరాటంలో రాజకీయ రంగు కావాలని అంటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జర్నలిస్టుల హక్కుల కోసం కలిసోచ్చే పార్టీలకు యూనియన్లకు అతీతంగా



స్వాగతిస్తున్నామని అసత్య ప్రచారాలు బురదజల్లే ఆలోచనలు మానుకోవాలని కొందరి నాయకులకు దీక్ష శిభిరం నుండి సూచించారు. మా ప్రయత్నం ఫ్లాట్లు, డబుల్ బెడ్రూమ్స్, కనీస హక్కులు సాధన కోసమేనని అందులో ఎక్కడ పదవులు అధికారం లేదని తేల్చి చెప్పారు.

## భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ప్రెసిడెంట్‌గా బండారి ప్రశాంత్



**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ప్రెసిడెంట్ గా వెంకటాపూర్ మండలానికి చెందిన బండారి ప్రశాంత్ ను నియమించడం జరిగింది. ఈమేరకు ప్రశాంత్ కు నియామక పత్రాన్ని తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ బొజ్జ సమ్మయ్య యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రెసిడెంట్ బండారి ప్రశాంత్ మాట్లా డుతూ..తనకు భూమాత రైతు సంక్షేమ సంఘం ములుగు జిల్లా ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్టేట్ లో రైతాంగం ధరణితో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతాంగానికి అండగా ఉంటూ భూమాత రైతు సంక్షేమ సంఘం తరఫున వారధిగా పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సాదం గట్టయ్య,స్టేట్ కమిటి మెంబర్ ముక్కెర నరహరి, స్టేట్ జనరల్ సెక్రెటరీ జోగు మొగిలి,హన్మకొండ జిల్లా ప్రెసిడెంట్ జాల్తారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాయపర్తి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యానికి హేమశాతం తక్కువ ఉండేలా చూసుకోవాలి సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోరస్ ఇస్తున్న ప్రభుత్వంధాన్యం చివ రి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. దళారులను నమ్మి మోసపోవద్దు. రాయపర్తి మండలంలోని ఉకళ్ళు గ్రామంలో మంగళవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో పీ ఎ.సి.ఎస్ స్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి లు హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల నుండి రైతులు మోసపోకుండా ఉండడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని అన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఇచ్చే రాయితీ పొందాలన్నారు. అనంతరం మండలంలోని కేశవాపురం శివారు ఎర్రగుంట తండాలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్ఐ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు మార్కెట్లను సద్వినియోగం చేసుకొని వారి ధాన్యాన్ని విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్ కుమార్, సీఈవో సోమిరెడ్డి పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, గూగులోతు శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి సూదుల నీఖిల్, రాంబాబు, యాదగిరి రెడ్డి, సదా శీను రవి తదితరులు



## లీడ్ ప్రోగ్రాం ద్వారా మెరుగైన విద్యాబోధన

**శీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి**




**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్**
లీడ్ ప్రోగ్రాం ద్వారా మెరుగైన విద్యాబోధన అందించడం జరుగుతుందని అందులో భాగంగానే మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలోలీడ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యను బోధించేందుకు లీడ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. విద్యార్థులకు పుస్తకంలోని విషయాలే కాకుండా విజువల్స్ రూపంలో చూపించడంలో లీడ్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. లీడ్ ద్వారా ఆడియో వీడియో ద్వారా విద్యార్థులకు బోధన సులభతరం అవుతుందని విద్యార్థులకు సోషల్ లో గ్రహాలు సైన్స్ లో శరీర ఆకృతి తదితర అంశాలు వివరించడంలో లీడ్ తేలికగా ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు. లీడ్ ద్వారా దేశ విదేశాలలో భాష మాట్లాడే విధానాలు లీడ్ ద్వారా సులభతరం అవుతుందని ఐఐటి నీట్ ఫౌండేషన్ కు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలు విద్యార్థులకు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని రవి వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశిధరచారి ప్రిన్సిపాల్ స్వప్న చారి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**- పులుకుర్తి లో సఖి అవగాహనా కార్యక్రమము**

**దామెర, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, అనూష తెలిపారు. మంగళవారం దామెర మండలం పులుకుర్తి అంగన్వాడి సెంటర్ లో సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, అనూష పాల్గొని మాట్లాడుతూ.. సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కౌన్సిలింగ్, సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ.. చట్టాలపై ప్రతి ఒక్క అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది. పిల్లలకు ఉన్న హక్కుల గురించి మరియు సేఫ్ టచ్.. అన్ సేఫ్ టచ్.. గురించి చెప్పటం జరిగింది. బైట వ్యక్తులను నమ్మి మోసపోకూడదు అని వివరించడం జరిగింది. సఖి




సెంటర్ 24 గంటలు పనిచేస్తుంది. సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్, చైల్డ్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుందని తెలిపారు. ఈ సదస్సులో వీఓఏ స్వర్ణలత, అంగన్వాడి టీచర్ సరళ, సంధ్య, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆదివాసి ఎరుకలను గుర్తించాలి

**- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా కేతిరి బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నిక**

**- తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**




**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఆదివాసీ ఎరుకల కులస్తులను గుర్తించాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లోకిని రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సంఘానికి ములుగు జిల్లా అధ్యక్షుడిగా కేతిరి బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా పల్లకొండ భాస్కర్, మేడ బంగారయ్య, సల్ల బాబు, ప్రధాన కార్యదర్శిగా పల్లకొండ ఎల్లస్వామి, కోశాధికారిగా పాలకుర్తి సురేష్, సహాయ కార్యదర్శులుగా జంగాల పల్లి రాజు, దేవర్ల పరమేష్, కేతిరి అశోక్, దేవర్ల రాజు , దేవర్ల సతీష్, పాలకుర్తి రాజు లను ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ఆదివాసీ ఎరుకల కులస్తులను ఏకం చేసి వారిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిస్థితులను వివరిస్తామని అన్నారు. ఇల్లులేకుండా బ్రతుకుతున్న ఎరుకల కులస్తులకు రాజీవ్ యువవికాసం అప్లై చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి వచ్చేలా చూస్తామని అన్నారు. అనంతరం జిల్లా మహిళా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు పాలకుర్తి ప్రమీల, జిల్లా ప్రధాన కార్యదర్శి కురాకుల సరోజన, ఉపాధ్యక్షురాలు కురాకుల సారమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పద్మ , జిల్లా కోశాధికారి సుల్తాన్ లావణ్యలను ఎన్నుకున్నారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కేతిరి రాజశేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, జిల్లా నాయకులు దుగ్యాల రాము, పులిచేరి సురేష్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు లోకిని సమ్మయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి మాను పాటి రమేష్, జిల్లా యూత్ కన్వీనర్ బిజిలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**- అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన సదస్సులు**



**వర్ధన్నపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** వర్దన్నపేట పట్టణ కేంద్రంలోని న్యూ బస్టాండ్ ఆవరణలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా యస్ ఎఫ్ ఓ సి హెచ్ జయపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో బస్ స్థాండ్ లో వివిధ గ్రామాల ప్రజలకి అగ్ని ప్రమాధాలని నివారించుట అవగాహన కల్పించుట కొరకై వారి సిబ్బంది తో కలిసి వారోత్సవాల కరపత్రాలని అందించి, సిబ్బంది తో కలిసి డెమో కార్యక్రమం నిర్వహించారు. ఫైర్ సిబ్బంది చేసిన విన్యాసాలని, వారు ప్రజలకి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు చేస్తున్న కృషికి బస్ స్థాండ్ ఆవరణలోని ప్రజలు ఆకర్శితులాయ్యారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి జయపాల్ రెడ్డి తో పాటు ఎల్ ఎఫ్ బి రవీందర్, అగ్నిమాపకులు కే దేవేందర్ రెడ్డి, ఎమ్ డి అజ్మీర్ పాషా, టీ శ్రీకాంత్, కే గోపాల్, డి ఓ పి. యస్ కే ఎమ్ డి రఫీక్. పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుకు ఎంపికైన అయితే సంపత్



**రాయపర్తి ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది సామజిక కార్యకర్త ఐత సంపత్ సోమవారం దళిత రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలలో భాగంగా గత కొన్ని. సంవత్సరాల నుంచి దళిత బడుగు బలహీన వర్గాలకు మానవత దృక్పధంతో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి దళిత రత్న అవార్డు కు తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ దళిత రత్న అవార్డును అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది అన్నారు. దీంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని ఇక ముందు కూడా బడుగు బలహీన వర్గాల కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అంబేద్కర్ వాదాన్ని ముందుకు తీసుకెళ్లి దళితుల కోసం మరిన్ని కార్యక్రమాలను చేపడతానని ఆయన అన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 15**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వడ్లకొండ సాత్విక, శ్రీకాంత్ దంపతుల కుమార్తె అనన్య జన్మదిన సందర్భంగా మంగళవారం దాన బస్తాలను అందజేశారు. అనన్య తాతయ్య దూలం కుమారస్వామి గౌడ్ కూతురు అల్లుడు సాత్విక, శ్రీకాంత్ దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన సాత్విక శ్రీకాంత్ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మహిళా సంఘం నూతన అధ్యక్షురాలుగా తేలూరి కరుణ ఏకగ్రీవంగా ఎన్నిక...



**డోర్నకల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)...**
మహిళా సంఘాలను అభివృది పరిచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని మహిళా సంఘ నూతన అధ్యక్షరాలు తేలూరి కరుణ అన్నారు. మంగళవారం మండలంలోని చిలుకోడు ఝాన్సీ లక్ష్మి, మండల సమైక్యసభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా 39 గ్రామసమైక్య మహిళాసంఘసభ్యుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సమైక్య మహిళా సంఘ సభ్యులందరు. కలసి నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఇందులో అధ్యక్షరాలుగా తేలూరి కరుణ, కార్యదర్శిగా నాగ జ్యోతి, కోశాధికారిగా ప్రమీల మిగితా మంది సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నాట్లు అధ్యక్షురాలు తెలిపారు. దింతో సంఘం సభ్యులకు రుణాలు అందించి వారికి ఆర్థికంగా మరింతగా అభివృది చెందెల కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కరుణ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఏకగ్రీవం చేసిన సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో, డిఆర్డిఏ ఏపిఎం శంకర్ నాయక్, సిసీలు స్వర్ణలత, మంజుల, రాధా, నళిని, కవిత, వివో ఏలు మహిళా సంఘలు పాల్గొన్నారు.

## వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆశా కుటుంబానికి అండ



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి...**
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆశా కార్యకర్త అందే స్వరూప కుటుంబానికి వసంతా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని గ్రామస్తులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. మండలంలోని చంట్టయ్యపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త అందే స్వరూప అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. మృతురాలి కుటుంబ సభ్యులు వసంత చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గుర్రాల రాజు, కర్ణ కంటి వినయ్ ,ముప్పు నవీన్ , లింగాల రాజు, లింగాల నరేందర్ , అందే దయాకర్, దేవేందర్, అర్జున్ నాయకులు పాల్గొన్నారు.

## బొల్లం రాంకుమార్ కు దళితరత్న అవార్డ్



**నర్సంపేట, ప్రజాజ్యోతి**

దళితుల ఐక్యత కోసం కృషి చేస్తూ, దళిత సమస్యలపట్ల చురుకుగా పనిచేసే వివిధ సంఘాల వ్యక్తులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చెసిన కమిటీ ద్వార దళితరత్న అవార్డు లను కేటాయిస్తుంది ఈ సంవత్సరం అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాల కమిటీ ప్రకటించిన పేర్లలో సామాజిక ఉద్యమకారుడు వరంగల్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బొల్లం రాంకుమార్ పేరును ప్రకటించడం జరిగింది. హైదరాబాద్ రవీంద్ర భారతి లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మెన్ లు చెరుకు రాంచందర్, ఇటుక రాజు, మాల మహానాడు రాష్టర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తదితరుల చేతులమీదుగా దళితరత్న అవార్డు ను అందుకోవడం జరిగింది. అనేక ఉద్యమాలలో క్రియాశీలకం గా పనిచేస్తూ ముందుకెళ్తున్న సందర్భంగా ఈ అవార్డును అందజేయడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**భీమదేవరపల్లి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి..**

... ముల్కనూర్ సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మంగళవారం రోజున ములుకనూరు సహకార గ్రామీణ పరపతి , మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ పారాబాయిల్డ్ రైస్ మిల్లు ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా సహకార అధికారి, సంజీవ రెడ్డి, హనుమకొండ జిల్లా పౌరసరఫరాల శాఖ, జిల్లా మేనేజర్, మహేందర్, హనుమకొండ జిల్లా పౌరసరఫరాల శాఖ, సప్లయ్ ఆఫీసర్, కొమురయ్య, ములుకనూరు సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి ప్రారంభించినారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం తరువాత సంఘ రైస్ మిల్లు, కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించినారు, జిల్లా అధికారులకు సంఘము నిర్వహిస్తున్న కార్యక్రమంలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమములో సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం, హనుమకొండ జిల్లా సహకార శాఖ, భీమదేవరపల్లి మండల నోడల్ ఆఫీసర్ రవీంద్ర , పాల్గొన్నారు.

## వేసవిలో దాహార్తి తీర్చడానికే చలివేంద్రం

**-జన వికాస సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర**



**మరిపెడ,ఏప్రిల్15(ప్రజాజ్యోతి)**

వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ సెంటర్ ఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో జల వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన గుండగాని వెంకన్న కుమార్తె గుండగాని పూజిత జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ ప్రయాణికులు, ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చల్లని తాగునీటిని అందించేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో మూడు నెలల పాటు బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. జన వికాస సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సహ కోఆర్డినేటర్ జుజ్జురి వాణి, దోనికేన ఉపేంద్ర, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బందికి ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో వైద్యాధికారులకు, ఫార్మసిస్టులకు, సూపర్వైజర్, సంబధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాధి నిరోధిక టీకాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతము చేసినప్పుడే మాతా శిశు ఆరోగ్య రక్షణ ఉంటుందని తెలిపారు. రొటీన్ ఇమ్యునైజేషన్ లో టీకాలు తీసుకోకుండా ఉన్న పిల్లలను గుర్తించి వారికి టీకాలు ఇవ్వడం జరుగుతుంది. అందుకోసం ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన శిశువులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని కోరారు. ప్రత్యేక స్పెషల్ ఇమ్యునై జేషన్ క్యాంపెయిన్ డ్రైవ్ మూడు రౌండ్లలో జరుగుతుంది. మొదటి రౌండు ఏప్రిల్ లో 21 నుండి 28 వరకు, రెండవ రౌండ్ మే 21 నుండి 28 వరకు, మూడవ రౌండ్ జూన్ నెలలో 23 నుండి 30 వరకు వాక్సినేషన్ జరుగుతుందని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలను నిల్వచేసే ఈవిన్ అనే మొబైల్ అప్లికేషన్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. కోవిడ్ వ్యాక్సినేషన్ రూపొందించిన కోవిన్ పోర్టల్ లాగా గర్భిణులకు మరియు చిన్నపిల్లల కోసం రూపొందించిన యు- విన్ పోర్టల్ గురించి పైన కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇక నుండి వ్యాధి నిరోధిక టీకా తీసుకున్న చిన్న పిల్లల యొక్క వివరాలు తప్పకుండా యు విన్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరినారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిస్ట్రిక్ట్ ఎమనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు మరియు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎఫ్ టియు మాజీ జాతీయ కార్యదర్శి ముక్తార్ పాషా స్మారక స్తూపం ఆవిష్కరణ

**-వర్గ సమాజం వున్నంతకాలం వర్గపోరాటాలు సాగుతూనే వుంటాయి.**

**-శ్రామిక వర్గ పోరాటాలలో పాషా స్ఫూర్తి చిరస్థాయిగా నిలిచి వుంటుంది.ల-న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు యస్ వెంకటేశ్వరరావు.**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరు మధు**



**బయ్యారం,,ఏప్రిల్ 15. ప్రజా జ్యోతి**

భారత దేశంలో భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ రాజ్యమేలుతున్నదని అడుగడుగునా పీడిత ప్రజలు దోపిడీకి గురవుతున్నారని, వారి విముక్తి కోసం శ్రామిక వర్గ పోరాటాలు నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి యస్కే. ముఖ్తార్ పాషా స్మారకార్థం కొత్తపేట వద్ద నిర్మించిన స్తూపాన్ని యస్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం బయ్యారం కోదండరామ ఫంక్షన్ హాల్లో పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో మతోన్మాద ఫాసిస్టు ప్రమాదం ముంచుకొస్తున్నదని ,శ్రామికవర్గంపై దాడులు, అణచివేత పెరుగుతున్నాయని అన్నారు. సామ్రాజ్య వాద, ఫ్యూడల్, పెట్టుబడిదారీ శక్తులను ఎదుర్కోవటానికి విప్లవశక్తుల ఐక్యత తక్షణావసరమన్నారు. విప్లవకారుల ఐక్యతా చర్చలకు వెళ్ళిన క్రమంలోనే పాషా కరోనా బారిన పడి అమరుడయ్యాడని యస్వీ అన్నారు. పాషా అమరత్వం స్ఫూర్తితో రెండు న్యూడెమోక్రసీ సంస్థలు ఒకే పార్టీగా విలీనమయ్యాయని అన్నారు. ఈ సభలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,కే గోవర్ధన్,పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు వీ సంధ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ అనూరాధ, జే సీతారామయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు,ముక్తి సత్యం, తుపాకుల నాగేశ్వరరావు,రాము,సాగర్, ఏపూరి వీరభద్రం, యండీ రాసుద్దీన్, మాదంశెట్టి నాగేశ్వరరావు లు ప్రసంగించారు.. సభకు ముందు కొత్తపేట ,బయ్యారంలలోవందలాది మంది ప్రజలు, కళాకారులతో ప్రదర్శన నిర్వహించారు. ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదంర్శులు పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, భద్రాద్రి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొక్కు సారంగపాణి,తోడేటి నాగేశ్వరరావు,డీ ప్రసాద్,జిల్లా పార్టీ, ప్రజాసంఘాల నాయకులు గుజ్జు దేవేందర్, హెచ్ లింగ్యా, ఊడుగుల లింగన్న య్య,యాకన్న,జడ సత్యనారాయణ , గుగులోత్ సక్రు,గుజ్జు దేవేందర్, ఇడంపాక శ్రీశైలం, పుల్లన్న ,సూర్యం,పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతమ్మ,ఊకె, పద్మ, బోనగిరి మధు,మాదారపు నాగరాజు, పీవైల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, బట్టు చైతన్య, గణేశ్,బూర్క వెంకటయ్య, గజ్జి లింగయ్య,నేతకాని రాకేశ్,యస్కే బాబు,పూనెం బిక్షం,తోకల వెంకన్న,చింత వెంకన్న,అరుణోదయ జిల్లా కార్యదర్శి చారి హరీష్, భారతి,చిన్నం లక్ష్మీ, యండీ కవిత,జడ ఐలమ్మ,బయ్య శారద,భద్రాద్రి జిల్లా న్యూడెమోక్రసీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావుపాల్గొన్నారు.

## 'డిస్నీల్యాండ్' స్కూల్ కు రాష్ట్రస్థాయి గోల్డెన్ స్కూల్ అవార్డ్ మరియు ఒలంపియాడ్ లో ర్యాంకులు..



**దామెర, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

'డిస్నీల్యాండ్' స్కూల్ కు రాష్ట్ర స్థాయి గోల్డెన్ స్కూల్ అవార్డ్ మరియు ఒలంపియాడ్ లో ర్యాంకులు వచ్చాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఇండియన్ టాలెంట్ పరీక్షలలో హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ పరిధిలోని డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్, మాథ్స్ ఒలంపియాడ్ లో మరియు డ్రాయింగ్ లలో కైరవ్ కాంత్ 8వ, సామర్ల శ్రీవాణి 15వ ర్యాంకు, సుష్మిత జిట్టబోయిన 18వ ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించడం పట్ల పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం డైరెక్టర్లు బాలుగు శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే అద్భుతమైన ప్రతిభను చూపి రాష్ట్ర ర్యాంకులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రాష్ట్ర స్థాయి లో గోల్డెన్ స్కూల్ అవార్డు సాధించినందుకు స్కూల్ యాజమాన్యం ను తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 15**

, మండల కేంద్రానికి చెందిన హనుమ రాజు 34 అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామస్తుల వ్రతను ప్రకారం హనుమ రాజు రోజువారి కూలిగా జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఇటీవల రాజు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున నోటి నుండి రక్తం వచ్చి మృతి చెందినట్లు తెలిపారు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజు మృతితో గ్రామంలో విషాదం నెలకొంది

# ప్రశ్నల కొడవళ్ళు - నేను మరణిస్తూనే ఉన్నాను

**వర్ధన్నపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**
అతడు అక్షరాలకు ఆప్యాయతలను అద్దుతాడు. పదాలకు ప్రాణం పోస్తూ వాక్యాలను ప్రశ్నల కొడవళ్ళుగా మలిచి సమాజపు రుగ్మతలపై పోష్టుమార్టం చేస్తాడు. ఓరుగల్లు సాహిత్య మాగాణిలో కవన విత్తనాలను నాటుతూ సంపుటాల పంటను పండిస్తూ తనదైన ముద్రతో కవన పరిమళాల సుగంధాలతో పాఠకుల శెవులల్లో శక్కర పోస్తున్నాడు. అతడే కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్. భిన్నమైన శైలితో విభిన్నమైన అంశాలపై తన వాణిని తన బాణిని వినిపిస్తూ సాహితీ లోకంలో సాగిపోతున్న బిల్ల మహేందర్ ఇటీవల తన కొత్త కవితా సంపుటి , నేను మరణిస్తూనే ఉన్నాను, వెలువరించి సాహితీ విమర్శకుల ప్రశంసను పొందాడు. ఈ కవితా సంపుటిలో మొత్తం 63 కవితలు మదిని దోచుకుంటూ దేనికదే ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

**నిలబడే వాక్యం కోసం అనే కవిత లో....**

ఏదో ఒకటి రాసేయ్ఏది రాసినా నీకు నువ్వు గా రాయి. నిప్పుల్లో కాల్చినా నిలబడే వాక్యాన్ని రాయి. అంటూ కవులు రాసే ఏ వాక్యాలైన నిర్భయంగా కుండ బద్దలు కొట్టినట్లుగా ఉండాలనీ , దానిలో ఆర్ద్రత కనపడాలనీ , బడుగుల జీవితాలకు అద్దం పట్టేలా ఉండాలనీ, చరిత్రపుటల్లో నిలిచిపోయేలా తనదైన శైలిలో అక్షర శిల్పాన్ని చెక్కాలని సూటిగా సూచించాడు కవి...

**-మనిషి దేవుడని ప్రకటిద్దాం" అనే కవితలో**



సాగుతున్న మృత్యువు క్రీడలోమనిషే మనిషికి తోడుండాలి. మనిషే మనిషికి అండై నిలబడాలిమనిషే మనిషికి దేవుడవ్వాలి అని అంటాడు. పై పద్యంలో ప్రపంచాన్ని తన కౌగిట్లో బంధించిన చిన్న నలుసు కరోనా మృత్యు క్రీడను ఆడుతూ శవాల గుట్టలతోటి సంసారం చేస్తుంటే తెల్ల కోటు వారియర్స్ తెగువను చూపిస్తూ తన ప్రాణాలను ఆనకట్టగా వేసి సంజీవనిని పంచుతున్న తీరును కవి దేవుడు ఎక్కడో లేడు సాటి మనిషిలోనే ఉన్నాడని, ఇరుకుగా ఉన్న మనసులను విశాలం చేసుకోవాలని చాలా చక్కగా చెప్పాడు.

**-జాగ్రత్త అనే మరో కవితలో**

బిడ్డా జాగ్రత్త ఈ దేశమిప్పుడుఓ రాక్షస రతీ క్రీడా కేంద్రం అని పెద్ద సాహసోపేతమైన స్టేట్మెంట్ ను రాశాడు. కవి మగువలపై జరుగుతున్న మూక దాడులను నిరసిస్తూ అంతరిక్షంలో అడుగు పెట్టినా కడలి అంతును కనిపెట్టినా జగతి విజేతగా నిలిచినా స్త్రీలు నిత్యం ఏదో ఒక మూలన అణచబడుతూ చరచబడుతూ తన జీవన సమరాన్ని సాగిస్తున్నారని ఆవేదన చెందుతాడు.. మాటలను కలుపుతారు, మనసులను విప్పుతారు, ఆపై మృగాళ్ళు కాళ్లకు చక్రాలను కట్టుకొని చుట్టూ ప్రేమ దోమ అంటూ భూమిలా తిరుగుతూ నిన్ను అంతం చేసే వరకు కంటి పై రెప్పను వాలనీయరని , సమాజంలో తోడేల్లు ఉన్నాయనీ పడతులను జాగ్రత్త గా ఉండమని చెప్పుతూ స్త్రీల పక్షపాతిగా నిలిచాడు. రైతు మరణించడమంటే నీ దేహం , దేశం రెండూ అంతమవుతున్నట్టే. అంటాడు చెమట పద్యం అనే మరో కవితలో కర్షకుల కష్టాలను కన్నీళ్లను తుడవలేని ప్రభుత్వాలపై ప్రశ్నల కొడవళ్ళను విసిరాడు. మట్టి మనుషుల బాధలను గాధలను ఆలకించాలని బురద నుండి బువ్వను తీసి ప్రపంచానికి పట్టెడన్నం పెట్టే రైతులకు చేయూతను అందించాలని రైతే లేకపోతే దేశమంతా ఆకలితో అలమటించి పెద్ద శవపేటికగా తయారవుతుందని హెచ్చరించాడు. కవి సతీమణి మెడలో ఉన్న వసంతహారం గురించి చక్కనైన అక్షరాల పొందికతో కవితను కవిత్వీకరించాడు. వసంతమా వసంతమానువ్వు తన మెడలో కన్న ఆ చీకటి గదిలోనే ఎక్కువ రోజులు రెక్కలు తెగి బంధీగ మిగిలిపోయావు కదనే, అంటూ మధ్య తరగతి బతుకుల అతుకుల సంసారాలకు సజీవ సాక్ష్యంగా కవితను మలిచాడు. సహచరి మెడలో కన్నా బ్యాంకులోనే ఎక్కువ రోజులు ఉండి తన ఆర్థిక అవసరాలను తీర్చుతూ ఆపద్బాంధవుడిగా కష్టమొచ్చినా నష్టమొచ్చినా వసంతహారం ఆదుకొని కన్నీళ్లను తుడిచిందని చాలా గొప్పగా భావ వ్యక్తీకరణ చేశాడు కవి. బిల్ల మహేందర్ కవిత్వం కమ్మని కాఫీ లాగ, అమ్మ చేతి గోరు ముద్దలా, మండుటెండలో చల్లని మజ్జిగ తాగినట్టు, చదువుతున్నంత సేపు పాఠకులు ఏదో తెలియని ఒక అనుభూతిని పొందుతారు. కవి లో సామాజిక స్పృహ అడుగడుగులో తొణికిసలాడుతుంది. సమాజానికి తనవంతు సహకారాన్ని అందించాలనే తపన, కులాల కుమ్ములాటలు మతాల అడ్డుగోడలు లేని సమ సమాజం కావాలనే ఆరాటం కనబడుతుంది. అలతి అలతి పదాలతో నిగూఢమైన అర్థాన్ని, భావాన్ని వ్యక్తీకరిస్తూ కవిత్వాన్ని అల్లడమనేది గొప్పనైన విషయం. ఉదారంగా ఎలాంటి ఆడంబరాలు లేకుండా తనకు తానే కవిత్వాన్ని ఎడిట్ చేసుకుంటున్నాను. అని స్వచ్ఛమైన మనసుతో కవి ప్రకటించడం విశేషం. ఈ కవి నిత్యం అన్వేషణ పదాల ప్రయోగం చేస్తూ సదా విద్యార్థిగా ఉంటూనే వర్ధమాన కవులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. కవితా సంపుటికి కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే మరియు కవి నారాయణ స్వామి వెంకటయోగి రాసిన ముందుమాటలు మనల్ని ఆలోచింపచేసి పుస్తకాన్ని అసాంతం చదివేలా చేస్తాయి. కవి భవిష్యత్తు లో మరిన్నీ సంపుటాల తో సమాజాన్ని మేల్కొలుపే కవిత్వాన్ని పాఠకులకు అందజేయాలని మనసార కోరుకుంటూ అభినందనలు తెలియజేస్తూ ప్రతులకోసం చరవాణి 9177604430 ను సంప్రదించగలరు. తాటిపాముల రమేశ్ (తార )కవి, ఉపాధ్యాయుడు7981566031.

# 15 మాసాల్లోనే అభాసు పాలైన ఏకైక పార్టీ కాంగ్రెస్..

**తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకుంది..**

**బ్రహ్మాండమైన పాలన అందించారు..**

**రాష్ట్ర అభివృద్ధి పై తపన నాయకుడు కేసీఆర్..**

**27న జరగబోయే సభ చరిత్రలో నిలుస్తుంది..**

**మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్..**



**ఎల్కతుర్తి, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**
ఆధికారంలోకి వచ్చిన15 నెలల్లో పాలనాపరంగా అభాసుపాలైన ఏకైక ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఎంపీ, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీష్‌కుమార్, పెద్ది సుదర్శన్రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాసభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న భావేదికను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఉచిత హామీలతో అమల్లోకి వచ్చిన కాంగ్రెస్వాటిని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. బహుషా ఏ ప్రభుత్వం కూడా ఇంత తొందరగా ప్రజల చేత ఛీ కొట్టించుకున్న సందర్భాలు లేవని చెప్పారు. కాంగ్రెసూడా ఇంత ప్రజా వ్యతిరేకత వస్తదని ఊహించి ఉండకపోవచ్చన్నారు. బీఆర్ఎ ఎస్ అధినేత కేసీఆర్ గత 10 ఏండ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధితో బ్రహ్మాండమైనపరిపాలన అందించారని పేర్కొన్నారు. ఆనాడు ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ పోరాడన్నారు. నాడు తెలంగాణ సాధిస్తామని చెప్పి సాధించిన ఏకైక పార్టీ గులాబా జెండా అన్నారు. తెలంగాణ వెనకబడి ఉన్న ప్రాంతమన్న అభిప్రాయం ఉండేదని, కానీ పాలక పగ్గాలు చేపట్టిన కేసీఆర్ అభివృద్ధిచేసుకోవచ్చని చేసి రుజువు చేశారని కొనియాడారు. దురదృష్టవశాత్తు పార్టీలు గెలుస్తాయి. ఓడుతాయని, కానీ ప్రజలకు మంచి చేస్తేనే ఎవరినైనా గుర్తు పెట్టుపెట్టుకుంటారనివివరించారు. ఈ ప్రాంత అభివృద్ధి, సంక్షేమంపై కేసీఆర్కు ఉన్న తపన మరే నాయకునికి, పార్టీకి ఉండదని స్పష్టం చేశారు. 25 ఏండ్లు నిండిన పార్టీగా బీఆర్ఎస్ నేడు రజతోత్సవ వేడుకలకు సిద్ధమైందని, 27న జరగబోయే



బహిరంగ సభకు ప్రజల నుంచి స్పందన చాలా బాగుందన్నారు. స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేందుకు ప్రజలు ఉత్సాహం. చూపుతున్నట్లు తెలిపారు. అలాగే ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లు దాదాపుగా పూర్తి కావస్తున్నాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ చెప్పారు. సభా వేదికను కేసీఆర్ సూచనల మేరకు 500 మంది ప్రతినిధులు కూర్చునేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సభా ప్రాంగణం,పార్కింగ్ కోసం ఇప్పటికే 1200 ఎకరాలు సేకరించాం. వరంగల్ సిద్ధిపేట- కరీంనగరల నుంచి వచ్చే వాహనాలకు ఆయా రూట్లలో పార్కింగ్ స్థలాలను గుర్తించాం. ఆయా ప్రాంతాల నాయకులు వచ్చి ముందుగానే పార్కింగ్ స్థలాలను చూసుకుని వెళ్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు సతీష్ కుమార్ తెలిపారు.